www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
సోమవారం | 09 | మార్చి | 2026
పేజీలు : 8

పోరాటాలతోనే హక్కుల సాధన

-మహిళల పట్ల కొనసాగుతున్న వివక్ష
-ఏపూరి లతాదేవి
-ఘనంగా మహిళా దినోత్సవం

2లో..

గిట్టుబాటు ఒట్టి మాటే..!

- పేరుకే మద్దతు ధర
- మక్క మద్దతు ధర క్వింటా రూ. 2,400
- కొనుగోలు చేస్తున్నది రూ. 1,400 మాత్రమే

వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధర లభించడం లేదు. పాలకులు ఎవరైనా ఏమి చెప్పినా మద్దతు ధర కేవలం ప్రకటనలకే పరిమితమవుతుంది. గడిచిన రెండేళ్లతో పోల్చినప్పుడే ఈ ఏడాది మొక్కజొన్న గణనీయంగా పెరిగింది. ఈ ఏడాది అతివృష్టి కారణంగా పత్తి దిగుబడి రాకపోవడం, కొద్దో గొప్పో పండితే దానికి గిట్టుబాటు ధర లభించ లేదు. రైతులు పత్తిని తొలగించి మొక్కజొన్నను సాగు చేశారు. పునాస పంటల తర్వాత నీటి వసతి గల రైతులు మొక్కజొన్న వైపే మొగ్గు చూపారు. ఇప్పుడు మొక్కజొన్న పంట చేతికి రాగా దళారులు ధర నియంత్రించి రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నారన్న ఆవేదనలో రైతులు ఉన్నారు. ప్రభుత్వ యంత్రాంగం దళారుల దోపిడీని చేష్టలూడిగి చూస్తున్నారు తప్ప ఏమి చేయలేని స్థితి.

-ప్రజాపక్షం/ఖమ్మం

2లో

నర్సింగ్ వృత్తి పవిత్రమైంది..

ప్రజాపక్షం/పాల్వంచ: సమాజంలోని అన్ని వృత్తుల కన్నా నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైనదని, ఆ కోర్సును చదువుకోవటానికి ముందుకు వచ్చిన మీరు సమాజ సేవకు అంకితం కావాలని ఎంఎల్‌ఏ కూనంనేని సాంబ శివరావు అన్నారు. పాల్వంచ పట్టణ పరిధి కిన్నెరసాని రహదారిలో గల ఓ ఫంక్షన్ హాల్‌లో అరోరా స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల ఆధ్వర్యంలో 2026 ఫ్రెషర్స్ డేను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా ఎంఎల్‌ఏ కూనంనేని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం

- సమాజసేవకు అంకితం కావాలి : కూనంనేని

కళాశాల చైర్మన్ హరిబాబు అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ నర్సింగ్ కోర్స్ ఎంచుకొన్న విద్యార్థినిలు కష్టపడి చదువుకొని పైకి ఎదగాలన్నారు. తల్లిదండ్రులకు, చదువుకున్న కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకొని రావాలని ఆకాంక్షించారు. అత్యుత్తమ బోధన చేస్తున్న అరోరా స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాలలో

మిగతా 2లో..

పేదలపై భారం మోపిన మోడీ : దండి

-గ్యాస్ ధర పెంపుపై సిపిఐ నిరసన

2లో

డబ్బు కోసం భర్తను చంపించిన భార్య

- పోలీసుల దర్యాప్తులో సంచనల విషయాలు
- నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలింపు

2లో

గిట్టుబాటు ఒట్టి మాటే..!

ప్రజాపక్షం/ ఖమ్మం : వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధర లభించడం లేదు. పాలకులు ఎవరైనా ఏమి చెప్పినా మద్ధతు ధర కేవలం ప్రకటనలకే పరిమితమవుతుంది. గడిచిన రెండేళ్లతో పోల్చినప్పుడే ఈ ఏడాది మొక్కజొన్న గణనీయంగా పెరిగింది. ఈ ఏడాది అతివృష్టి కారణంగా పత్తి దిగుబడి రాకపోవడం, కొద్దో గొప్పో పండితే దానికి గిట్టుబాటు ధర లభించ లేదు. రైతులు పత్తిని తొలగించి మొక్కజొన్నను సాగు చేశారు. పునాస పంటల తర్వాత నీటి వసతి గల రైతులు మొక్కజొన్న వైపే మొగ్గు చూపారు. ఇప్పుడు మొక్కజొన్న పంట చేతికి రాగా దళారులు ధర నియంత్రించి రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నారన్న ఆవేదనలో రైతులు ఉన్నారు. ప్రభుత్వ యంత్రాంగం దళారుల దోపిడీని చేష్టలూడిగి చూస్తున్నారు తప్ప ఏమి చేయలేని స్థితి.

రంగంలోకి రాని మార్క్‌ఫెడ్ :

మొక్కజొన్న పంట చేతికి వచ్చి రైతులు విక్రయించేందుకు సిద్ధమవుతున్న క్రయ, విక్రయాలు జరుగుతున్న మార్క్‌ఫెడ్ మాత్రం రంగంలోకి దిగలేదు. గతేడాది మార్క్‌ఫెడ్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం నిర్ణయించిన మద్ధతు ధర రూ. 2,200 చొప్పున కొనుగోలు చేసింది. ఈ ఏడాది రూ. 2,400 మద్ధతు ధర ప్రభుత్వం నిర్ణయించగా ఇంత వరకు మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేసేందుకు ముందుకు రాలేదు. మార్క్‌ఫెడ్ రంగంలోకి రాకపోవడంతో దళారులు చెప్పింది ధర అన్న చందంగా తయారైంది. మద్ధతు ధర రూ. 2,400 ఉండగా ఇప్పుడు క్వింటా కేవలం రూ. 1,400 నుంచి రూ.1,500లకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. మొక్కజొన్నను విక్రయించేందుకు మరో ప్రత్యామ్నాయం లేకపోవడంతో రైతులు ప్రైవేటు వ్యాపారులకు విక్రయించాల్సిన పరిస్థితి దాపురించింది. ఈ ఏడాది గతేడాదితో పోల్చి చూసినప్పుడు పెట్టుబడులు గణనీయంగా పెరిగాయి. మొక్కజొన్న సాగుతో లాభాలు రాకపోయినా నష్టరాదులే అన్న దీమా రైతుల్లో ఉండేది. ఇప్పుడు మొక్కజొన్న సాగు చేసిన రైతులకు కూడా గిట్టుబాటు ధర లభ్యం కాకపోతే నష్టపోవాల్సి వస్తుందన్న ఆవేదనలో ఉన్నారు.

మద్ధతు ధర అమలుపై కరువైన చిత్తశుద్ధి :

వాస్తవానికి కేంద్ర ప్రభుత్వం వ్యవసాయోత్పత్తులకు నిర్ణయిస్తున్న మద్ధతు ధర, పెట్టుబడి, దిగుబడి ఆధారంగా లేదన్నది వాస్తవం. దశాబ్ద కాలంలో వ్యవసాయ రంగ పెట్టుబడులు గణనీయంగా పెరిగాయి. కొన్ని పంటలకు సంబంధించి నాలుగు రేట్లు పెరగగా మరికొన్నింటికి పెట్టుబడి ఆరేడు రేట్లు పెరిగింది. వ్యవసాయ యాంత్రీకరణ, రసాయనిక, పురుగు మందుల ధరల పెరుగుల, కూలీ రేట్లు పెంపు వ్యవసాయ పెట్టుబడులు పెరిగేందుకు కారణమయ్యాయి. డా॥ స్వామినాథన్ సిఫారసుల ప్రకారం కాకపోయినా కనీస పెట్టుబడి ఆధారంగా మద్ధతు ధర నిర్ణయించడం లేదు. వ్యవసాయేతర విషయాలకు వస్తే వస్తు ఉత్పత్తికి అయ్యే ఖర్చు, లాభాలను కలిపి వస్తు ధర నిర్ణయించినప్పుడు ఆమోద ముద్ర వేస్తున్న ప్రభుత్వం వ్యవసాయ రంగానికి సంబంధించి భిన్నంగా ఆలోచిస్తుంది. అందుకే వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించాలన్న డిమాండ్‌తో అనేక దశాబ్దాలుగా రైతాంగ ఉద్యమాలు జరుగుతున్నాయి. పాలకులు ఎవరైనా రైతుల పట్ల వివక్షనే ప్రదర్శిస్తున్నారు. రైతాంగ సమ్మతం కాకపోయినా నిర్ణయించిన మద్ధతు ధర పైన వ్యవసాయోత్పత్తులను కొనుగోలు చేసేందుకు ఏ చర్యలు చేపట్టడం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దింపి మొక్కజొన్నను కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. లేనిపక్షంలో రైతుల పక్షాన ఆందోళనలు చేపడతామని రైతు సంఘాలు హెచ్చరించాయి.

పేదలపై భారం మోపిన మోడీ : దండి

ప్రజాపక్షం/ఖమ్మం : గ్యాస్ ధర పెంపుతో మోడీ పేదలపై భారం మోపుతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఆరోపించారు. మోడీది ఎప్పుడు కార్పోరేట్, సంపన్న వర్గాల పక్షమేనని మరోసారి తేలిపోయిందన్నారు. గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కొత్తగూడెం అల్లిపురం రోడ్డులో నిరసన కార్యక్రమం చేపట్టారు. గ్యాస్ బండతో మహిళలు ప్రదర్శన నిర్వహించారు. నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి దండి సురేష్ మాట్లాడుతూ పెరిగిన ధరలతో సామాన్యులు ఇబ్బందులు పడుతుంటే గ్యాస్ ధర పెంచి పేదలు బతకలేని స్థితికి మోడీ ప్రభుత్వం నెట్టివేస్తుందన్నారు. క్షేత్రస్థాయి మొదలు అంతర్జాతీయ విధానాల వరకు మోడీ నిర్ణయాలు ప్రజలకు వ్యతిరేకంగా ఉంటున్నాయని మోడీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు సాగిల పడటం వల్ల ఇప్పుడు యుద్ధం జరుగుతున్నదని దేశ అలీన విధానానికి మోడీ తిలోదకాలు ఇచ్చారని సురేష్ తెలిపారు. యుద్ధం కారణంగానే గ్యాస్ ధరలు పెరిగాయన్నారు. భవిష్యత్తులో డీజిల్, పెట్రోల్, ఎరువులు, నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరుగుతాయని ప్రజలు మరిన్ని ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని సురేష్ పిలుపునిచ్చారు. నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్‌కె జానిమియా, ఏపూరి లతాదేవి, తోట రామాంజనేయులు, పగడాల మల్లేష్, సిహెచ్ సీతామహాలక్ష్మి, మేకల శ్రీనివాస్, యానాలి సాంబశివరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు వరదా నర్సింహారావు, తాటి నిర్మల, కన్నెబోయిన విజయమ్మ, నాయకులు రావుల హన్మంతరావు, మాడుగుల నాగేశ్వరరావు, సరోజనమ్మ పాల్గొన్నారు.

పోరాటాలతోనే హక్కుల సాధన

ప్రజాపక్షం/ఖమ్మం : పోరాటాల ద్వారానే మహిళా హక్కుల సాధన సాధ్యమవుతుందని మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఏపూరి లతాదేవి తెలిపారు. సుదీర్ఘ కాలం పోరాడి సాధించుకున్న హక్కులు మోడీ పాలనలో కోల్పోతున్నామని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక వన్‌టౌన్ సిపిఐ కార్యాలయం వద్ద మహిళా దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పోటు కళావతి అధ్యక్షతన జరిగిన సభలో లతాదేవి మాట్లాడుతూ జనాభాలో సగ భాగం ఉన్న మహిళలకు ఆశించిన స్థాయిలో హక్కులు, అవకాశాలు దక్కడం లేదన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించిన చట్ట సభల్లో మాత్రం 33 శాతం రిజర్వేషన్‌లు మాత్రం కల్పించడం లేదు. అనేక దశాబ్దాల పాటు గీతాముఖర్జీ లాంటి వారు పోరాడిన ఫలితం దక్కలేదని ఆమె తెలిపారు. 21వ శతాబ్దంలోనూ మహిళల పట్ల వివక్ష కొనసాగుతుండటం అత్యంత బాధాకరమన్నారు. పెరిగిన శాస్త్ర సాంకేతిక రంగాల్లో మహిళలు ముందు వరుసలో ఉన్న లైంగిక వేధింపులు తప్పడం లేదని వైద్యులు, న్యాయవాదులు సైతం కామాంధులకు బలవుతున్నారని ఇటువంటి కామాంధులకు తక్షణ శిక్షలు అమలు జరిగేలా చట్టాలను సవరించాలని డిమాండ్ చేశారు. సమాజంలో మహిళలకు సానుకూలంగా మార్పులు రావాలని లతాదేవి కోరారు. పెరిగిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. మహిళలు చైతన్యవంతులైనప్పుడే కుటుంబం తద్వారా సమాజం, దేశం పురోగమిస్తుందన్నారు. వివిధ రంగాల్లో రాణించిన మహిళలను ఘనంగా సన్మానించారు. మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి సందేశాలు ఇవ్వగా మహిళా సమాఖ్య బాధ్యులు సిహెచ్ సీతామహలక్ష్మి, తాటి నిర్మల, కన్నెబోయిన విజయమ్మ, జమ్ముల లక్ష్మి, ఓరుగంటి ప్రమీల, సౌజన్య, సరోజనమ్మ, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

నర్సింగ్ వృత్తి పవిత్రమైంది..

(మొదటిపేజీ తరువాయి)

చదువుకోవటం శుభ పరిణామన్నారు. అన్ని వృత్తులకన్నా అత్యుత్తమమైన నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైనదని, తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పలు ఇబ్బందులను ఎదుర్కొంటూ ఇతరులు ప్రాణాలను కాపాడే వృత్తిలో ఉంటున్న మీరు తల పైకెత్తి గర్వపడాలని సూచించారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితిలో నర్సులు చేసిన సేవ వెలకట్టలేనిదని చెప్పారు. వారి సేవలను ఎంత కొనియాడినా తక్కువేనన్నారు. వృత్తి ధర్మం పాటిస్తూ ఇతరులకు సహాయం చేస్తూ సమాజ సేవకు అంకితం కావాలని కోరారు. అనంతరం ఆతిథులను కళాశాల యాజమాన్యం శాలువా, పూలబొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా విద్యార్థినిలచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో చేసిన నృత్యాలు అలరించాయి. మొదటిగా ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావుతో పాటుగా అతిథులను కళాశాల యాజమాన్యం, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే. సాబీర్‌పాషా, కొత్తగూడెం మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ మూడ్ గణేష్, డిప్యూటి మేయర్ సిరిపురపు లలితకుమారి, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి, సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, 44వ, డివిజన్ కార్పోరేటర్ వీసంశెట్టి విశ్వేశ్వర్‌రావు, స్టూడెంట్స్, పేరెంట్స్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డబ్బు కోసం భర్తను చంపించిన భార్య

ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఇన్సూరెన్స్ సొమ్ము కోసం కట్టుకున్న భార్య కుట్ర పన్ని భర్తను హత్య చేయించిన ఘటన సంచలనం రేపింది. పోలీసులు మొదట ప్రమాదంగా భావించి దర్యాప్తు చేపట్టగా అసలు నిజాలు వెలుగులోకి వచ్చాయి. ఈ మేరకు ఏదులాపురంమున్సిపాలిటీలోని ఖమ్మంరూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌ఓ ముష్కరాజు వివరాలను వెల్లడించారు. ఖమ్మం నగరం గాంధీనగర్‌కు చెందిన చాగంటి రవి(55) పెయింటింగ్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. వరుసకు బావమరిదైన ఖమ్మంకు చెందిన దేశబోయిన శ్రీనివాస్, అతని స్నేహితులు బోగి రాజ్‌కుమార్, జోగి వెంకటేష్, చాగంటి ప్రశాంతి రవి పేరు మీద రూ.66లక్షల బీమా చేయించారు. ఈ నేపథ్యంలో బీమా సొమ్ముతో పాటు అతని కార్‌ను కాజేసేందుకు పై నిందితులు పథకం వేశారు. ఇందులో భాగంగా ఈనెల 2న రాత్రి సుమారు 8గంటల సమయంలో దేశబోయిన శ్రీనివాస్ పథకం ప్రకారం మందు తాగుదాం అని తన ఆటోలో రవిని బైటికి తీసుకువెళ్లి అందరూ కలిసి మద్యం తాగి ఖమ్మంరూరల్ మండలంలోని ఎం.వెంకటయ్యపాలెం శివారులో రవిని దింపి వెళ్లిపోయినట్లుగా నమ్మించారు. ఆ సమయంలో మద్యం మత్తులో ఉన్న చాగంటి రవి గ్రామం వైపు నడుచుకుంటూ వెళ్తుండగా వెంకటేష్‌కి చెందిన కారును నిందితుడు జోగి రాజ్‌కుమార్ వేగంగా నడపుతూ వెనుక నుంచి డీ కొట్టి హత్య చేశారు. అనంతరం నిందితులు కారును సమీపంలోని తనగంపాడు గ్రామంలోని నిందితుడు వెంకటేష్ మిత్రుడైన దంచినాల సురేష్ ఇంటి వద్ద యాక్సిడెంట్ అయ్యిందని తరువాత తీసుకెళ్తా అని కవర్‌తో కప్పి దాచారు. దర్యాప్తులో భాగంగా పోలీసులు గుర్తించి కారు, ఆటో, నిందితుల సెల్‌ఫోన్లు స్వాధీనపరుచుకున్నారు. చట్ట ప్రకారం నలుగురిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ కేసును ఎంతో చాకచక్యంగా త్వరితగతిన విచారణ చేసి నిందితులను అరెస్ట్ చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్‌హెచ్‌ఓ అభినందించారు.

గ్రామాభివృద్ధికి ప్రాధాన్యం : సర్పంచ్

ప్రజాపక్షం/చండ్రుగొండ: ప్రజాపాలనలో భాగంగా గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టామని పంచాయితీ చండ్రుగొండ గ్రామ పంచాయితీ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి తెలిపారు. ఇటీవల గ్రామంలోని అన్ని వార్డులను సందర్శించి ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆదివారం పంచాయితీ పరిధిలోని పలు వీధుల్లో చెత్త మొక్కలను తొలగించి గ్రావెల్‌తో రోడ్లను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఎండాకాలం దృష్ట్యా ముందస్తుగా గ్రామంలో చేతి పంపుల ఏర్పాటుకు సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు. అలాగే రాత్రి సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని వీధుల్లో వీధిలైట్లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పంచాయితీ పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అశ్వారావుపేట ఎంఎల్‌ఏ జారే ఆదినారాయణ సహకారంతో పంచాయితీని అభివృద్ధి పథకంలో ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు ఎంఎల్‌ఏకు అందజేయగా త్వరలోనే నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ అంతటి రామకృష్ణ, వార్డు సభ్యులు బుంగ శ్రీనివాసరావు, ఇమ్రాన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిన్నంశెట్టి మహేష్, బడుగు కృష్ణవేణి, సంక శంకర్, బడుగు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

పోచారంలో ఆదర్శ వివాహం

ప్రజాపక్షం/కూసుమంచి: మండలంలోని ఆదివారం నాడు పోచారం గ్రామంలో ఇఫ్ట్ రాష్ట్ర నాయకుడు ఇరుగు వెంకన్న కుమారుడు రాజేష్, రమ్యలకు జరిగిన ఆదర్శ వివాహ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ పార్టీకి చెందిన పలువురు ప్రముఖ నాయకులు పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి న్యూడెమోక్రసీ కేంద్ర నాయకుడు గాదె దివాకర్ ముఖ్య అతిథిగా హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈసందర్భంగా ఇఫ్ట్ జాతీయ ఉపాధ్యక్షులు పి ప్రసాద్, పాలేరు మాజీ ఎంఎల్‌ఏ కందాల ఉపేందర్‌రెడ్డి, మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు తదితరులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమాజంలో కుల, మత భేదాలు లేకుండా సరళంగా నిర్వహించే ఆదర్శ వివాహాలు సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. ఆర్భాటాలకు దూరంగా, ఖర్చులు తగ్గించి వివాహాలు జరపడం ద్వారా సమాజంలో మంచి మార్పు తీసుకురావచ్చని అన్నారు. ఈకార్యక్రమంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి విప్రో కుమార్, న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మధు, అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు నాగన్న, గ్రామానికి చెందిన నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

హెచ్‌పివి వ్యాక్సినేషన్‌తో క్యాన్సర్ నివారణ

-తల్లిదండ్రుల ఆమోదంతో బాలికలకు టీకా
-హెచ్‌పివి వ్యాక్సినేషన్‌ను ప్రారంభించిన కలెక్టర్

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : హెచ్‌పివి వ్యాక్సినేషన్‌తో మహిళలకు గర్భాశయ క్యాన్సర్ రాకుండా నివారించవచ్చునని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఖమ్మం జనరల్ ఆసుపత్రిలోని రేడియాలజీ హబ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలుపుతూ మహిళలకు వచ్చే గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం వ్యాక్సిన్ వచ్చిందన్నారు. కౌమర బాలికలకు హెచ్‌పివి టీకాను అందించడం ద్వారా భవిష్యత్తులో వచ్చే గర్భాశయ క్యాన్సర్‌ను కట్టడి చేసే అవకాశం ఉంటుందన్నారు. ఒకే మోతాదులో ఇవ్వనున్న హెచ్‌పివి టీకా గర్భాశయ క్యాన్సర్ నుంచి రక్షణ కల్పించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని టీకా సురక్షితమైందని ఖమ్మంజిల్లాలో ఉన్న బాలికలకు తల్లిదండ్రుల ఆమోదంతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా టీకా వేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. టీకా వల్ల లాభాలను తల్లిదండ్రులకు వివరించి అధిక సంఖ్యలో బాలికలకు టీకా అందేలా చూడాలన్నారు. అనంతరం బియస్సి నర్సింగ్ విద్యార్థినిలతో కలెక్టర్ మాట్లాడుతూ హెల్త్ కేర్‌లో నర్సులకు ప్రస్తుతం బాగా డిమాండ్ ఉందని తెలిపారు. ఆసుపత్రుల్లోనే గాక దేశంలో వృద్ధులను చూసుకునేందుకు నర్సుల అవసరం పెరుగుతుందన్నారు. బియస్సి నర్సింగ్ పూర్తి చేయడం ద్వారా దేశంతో పాటు విదేశాల్లో కూడా అవకాశాలు ఉంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, డిప్యూటీ మేయర్ ఫాతిమాజోహరా, డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ రామారావు, డిసిహెచ్‌ఎస్ రాజశేఖర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ నరేందర్, ఆర్‌ఎంవో రాంబాబు, రాజేంద్రప్రసాద్, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లిలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజాపక్షం/సత్తుపల్లిః అంతర్జాతీయ మహిళా దీనోత్సవ వేడుకలు సత్తుపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. సర్దార్ శ్రీ జలగం వెంగళరావు మున్సిపల్ భవనంలో మున్సిపల్ కార్మికులకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఎండలు తీవ్రతరంగా ఉన్న నేపథ్యంలో మున్సిపల్ కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ వేసవి కాలం మొత్తం ప్రతిరోజు ఉదయం విధులకు హాజరయ్యే క్రమంలో కార్మికులకు రాగి, జొన్న జావ అందించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ రిహన బేగం కమల్ పాషా, వైస్ చైర్మన్ బొంతు సుమలత ఆధ్వర్యంలో ప్రారంభించారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మున్సిపల్ కార్మికులకు జావ అందజేసి, మహిళా మున్సిపల్ కార్మికులకు బహుమతులు అందించారు. అదేవిధంగా సత్తుపల్లి పట్టణంలోని ఎస్టీ గర్ల్స్ హాస్టల్‌లో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, డాక్టర్ మట్టా దయానంద్ లు మొక్కలు నాటారు. అనంతరం హాస్టల్ విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ నరసింహ, మున్సిపల్ చైర్మన్ రిహన బేగం, వైస్ చైర్మన్ బొంతు సుమలత, మహిళా మున్సిపల్ కౌన్సిలర్లు, సత్తుపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు నసీమ షరీఫ్, విరివాడ అపర్ణ నాగభూషణం, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కార్మికులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు కాంగ్రెస్ పెద్దపీట

-కాంగ్రెస్ కార్యాలయంలో మహిళా దినోత్సవం

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తూ అన్ని పథకాలు వారి పేరున అమలు చేస్తుందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. వాస్తవానికి ఇది అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవమని కాలక్రమేణ ఇది మహిళా దినోత్సవంగా పిలవబడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సహచర మంత్రి వర్గం ఆధ్వర్యంలో మహిళల పేరుతో వినూత్న పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్లతో పాటు డ్వాక్రా గ్రూపులకు వడ్డీ లేని రుణాలు, ఆర్టిసిలో అద్దెబస్సుల నిర్వహణ, ఉచిత ప్రయాణం, గ్యాస్ సబ్సిడీ వంటి పథకాలను అమలు చేస్తుందన్నారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. పలువురు మహిళా మణులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, మేయర్ పునుకొల్లునీరజ, కొత్తా సీతారాములు, సయ్యద్ గౌస్, పుచ్చకాయల వీరభద్రం, మహిళా కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేసవి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి

- చైర్ పర్సన్ పోకబత్తిని అనితకు సిపిఐ కౌన్సిలర్ల విన్నపం

ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ ః వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని నీటి ఎద్దడి లేకుండా ఏదులాపురంమున్సిపాలిటీలో వేసవి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని చైర్ పర్సన్ పోకబత్తిని అనితను సిపిఐ కౌన్సిలర్లు కోరారు. ఈ మేరకు సాయిగణేస్‌నగర్‌లోని చైర్ పర్సన్ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య సమావేశంలో విన్నవించారు. ఈ సందర్భంగా 28వ వార్డు కౌన్సిలర్ దండి రంగారావు మాట్లాడుతూ...పెరగబోవు ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. తాగునీటి సరఫరా ఆరోగ్య సేవలు అగ్ని ప్రమాదాల నివారణ పర్యావరణ, పరిరక్షణ అంశాలపై సమగ్ర యాక్షన్ ప్లాన్ అవసరమన్నారు. అధికారులు ప్రణాళికా ప్రకారం గ్రామాలు పట్టణాల్లో తాగునీటి కొరత ఉన్న ప్రాంతాలను గురితచి ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. బోర్లు, నీటి, ట్యాంకులు మరమ్మత్తులు చేయించి నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. వేసవికాలంలో హీట్ స్ట్రోక్ కేసులు పెరిగే అవకాశం ఉన్నందున్న ప్రత్యేక ఏర్పాట్లపై దృష్టి సారించాలన్నారు. అలాగే వార్డుల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు అవగాహణ కల్పించడం మేలన్నారు. అంతేకాకుండా 28వ వార్డులోని శ్రీరామ్‌నగర్, చైతన్యనగర్, సాయి బృందవన్‌నగర్‌లో నీటి ఎద్దడి రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 29,30,32 వార్డుల్లో నీటి ఎద్దడి, సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి కనబరచాలన్నారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని చైర్ పర్సన్ పోకబత్తిని అనితను సిపిఐ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, 32వ వార్డు కౌన్సిలర్ బానోత్ దివ్య, పలు వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, పుర చైర్మన్‌కు ఘన సన్మానం

ప్రజాపక్షం/సత్తుపల్లిః అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎం.డి. రిహానా బేగంని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సత్కరించారు. మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, మహిళా సాధికారతకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా జాయింట్ కన్వీనర్ మెరిపే సురేష్, తెలంగాణ స్టేట్ వెల్ఫేర్ సెక్రటరీ ఎన్‌కే ఖాజా మొహిద్దీన్, తెలంగాణ స్టేట్ ప్రోగ్రామ్ సెక్రటరీ ఎం. గిడ్డయ్య, ఖమ్మం జిల్లా జాయింట్ కన్వీనర్ బి. శ్రీనివాసులు, ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం. సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం పట్ల నిర్లక్ష్యం వద్దు

ప్రజాపక్షం/వైరాః వైరా మున్సిపాలిటీ ఐదో వార్డులో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చెత్త సేకరణ డ్రైనేజీల క్లీనింగ్ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న ఆ వార్డు కౌన్సిలర్ కట్టా స్వరూపరాణి కృష్ణార్జున్‌రావు, ఈ సందర్భంగా వార్డులో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని ప్రజలు కూడా వార్డులో ఇంటి పరిసర ప్రాంతాలను నీరు నిల్వకుండా శుభ్రతగా ఉంచాలని మన ఆరోగ్యం మన చేతుల్లో ఉందని ఆమె అన్నారు. వార్డులో ఉన్న సమస్యలను నా దృష్టికి తీసుకురండి. వాటిని వెంటనే పరిష్కరిస్తానని కౌన్సిలర్ కట్టా స్వరూపరాణి కృష్ణార్జున్‌రావు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది వెంకటరావు, గజ్జల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌పివి టీకాను సద్వినియోగం చేసుకోండి

ప్రజాపక్షం/వైరాః వైరా ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు సోమవారం ఉదయం 11 గంటలకు హెచ్‌పివి వాక్సిన్ ప్రారంభించడం జరుగుతుంది. ఇది గర్భాశయా, సర్వైకల్ క్యాన్సర్ రాకుండా ఉండడం కోసం ఈ వ్యాక్సిన్ 14 నుంచి 15 సంవత్సరాల మధ్య ఉన్న ఆడపిల్లలకు ఉచితంగా వేయడం జరుగుతుంది. ఈ వ్యాక్సిన్ రూ.4500లు విలువ గల వ్యాక్సిన్ పూర్తిగా తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుంది. 14 నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలకి తప్పకుండా వేయించుకొని సద్వినియోగం చేసుకోవాలి. వచ్చేటప్పుడు ప్రతిఒక్కరూ ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకొని రావలెను. పిల్లలను తల్లిదండ్రులు వారి అనుమతితో తీసుకొని వచ్చి వ్యాక్సిన్ వేయించుకోగలరు. వైరా పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ శ్రీహర్ష తెలిపారు.

ఘనంగా మహిళా దినోత్సవం

ప్రజాపక్షం/వైరాః వైరా మండలం వల్లాపురం గ్రామంలో అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థినిలు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మన్నెం హనుమంతరావు అధ్యక్షతన ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వల్లాపురం గ్రామ తొలి సర్పంచ్‌గా పనిచేసిన మహిళ సర్పంచ్ వడ్డెపూడి జయమ్మను గ్రామపంచాయతీ పాలకమండలి ఆధ్వర్యంలో విద్యార్థినిలు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహిళా శక్తి యొక్క ప్రాముఖ్యతను కొనియాడారు. ఈ క్రమంలో సర్పంచ్ మన్నెం హనుమంతరావు, ఉప సర్పంచ్ వేల్పుల నారాయణ, సెక్రటరీ లక్ష్మణరావు, రాణాప్రతాప్, విద్యార్థులు ఎ.మహిత, ఎన్.తనిష్టా, ఎస్.ప్రశాంతి, ఎస్.సిరిచందన, కె.కీర్తి తదితరులు పాల్గొన్నారు.

పంజాల ఐలయ్యకు ఉగాది పురస్కారం

ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ ః
ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని టీచర్స్ కాలనీకి చెందిన కవి,రచయిత పంజాల ఐలయ్యకు ఉగాది పురస్కారం ఆదివారం లభించింది. దీనిని ఖమ్మం నగరంలోని భక్తరాందాస్ కళాక్షేత్రంలో మహిళా దినోత్సవం సందర్భంగా రాయల్ సక్సెస్ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ స్వరమాధురిమ కల్చరల్ ఆధ్వర్యంలో ప్రధానోత్సవం చేశారు. అవార్డుతో పాటు మెమొంటో సర్టిఫికెట్‌ను అందుకున్నారు. ఉగాది పురస్కారం అందుకోవడంపై పలువురు సాహిత్యవేత్తలు అభినందించారు.

ముమ్మరంగా ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక

ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ ః
ఖమ్మంరూరల్ మండలంలోని ఆరెంపుల గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ముమ్మరంగా జరుగుతుంది. ఈ సందర్భంగా అక్కడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని చెత్తను చీపురు సర్పంచ్ బండి సతీష్, ఉప సర్పంచ్ దావుద్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు బండి జగదీష్ చీపురు పట్టి ఊడ్చారు. అలాగే అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని, పంచాయతీ కార్యాలయంలో ఎంపిఓ శ్రీదేవి, వార్డు సభ్యులను శాలువలతో సత్కరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు

ప్రజాపక్షం/బూర్గంపాడు: పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, మహిళా కాంగ్రెస్ నాయకురాలు భూక్య సుగుణల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు బూర్గంపాడులో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బూర్గంపాడు సర్పంచ్ మందా నాగరాజు, సారపాక సర్పంచ్ శివరాం కిషోర్ నాయక్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహిళల హక్కుల కోసం జరిగిన పోరాటాల ఫలితంగానే అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పడిందని పేర్కొన్నారు. మహిళల సామాజిక, ఆర్థిక రాజకీయ రంగాల్లో సమాన హక్కులు సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళలను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బోడ దివ్య, నాయకురాలుభూక్య పద్మ, భూక్య జయశ్రీ, పందాల సరిత, రాజేశ్వరి, రాణి, కళ్యాణి, జయమ్మ, పార్టీ నాయకులు ఇంగువ రమేష్, మహమూద్ ఖాన్, దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, చారి, కైపు శ్రీనివాసరెడ్డి, గుద్దేటి ప్రవీణ్, రాజేష్, ధర్మయ్యలు పాల్గొన్నారు.

మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత

ప్రజాపక్షం/చంద్రుగొండ: మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ తుమ్మలపల్లి సురేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మహిళలందరిని గౌరవించే విధంగా ప్రతి ఒక్కరూ ఉండాలని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ సమాజ అభివృద్ధికి ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి, మండల మహిళా అధ్యక్షురాలు బడుగు కృష్ణవేణితో పాటు గ్రామ పంచాయితీ మహిళా కార్మికులను శాలువాలతో సత్కరించి, మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ అంతటి రామకృష్ణ, గ్రామ పంచాయితీ కార్యదర్శి కొమ్మినేని రాధాకృష్ణ, పంచాయితీ కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నవ వధూవరులకు ఆశీర్వాదం

ప్రజాపక్షం/బూర్గంపాడు: పాల్వంచ మండలం హెచ్‌నగర్‌లోని హెచ్ కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన వివాహ మహోత్సవం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగింది. లక్ష్మీపురం గ్రామ పంచాయితీకి చెందిన పాలెం శ్రీనివాస్‌రెడ్డి, రాజ్యలక్ష్మి దంపతుల కుమారుడు ప్రకాష్‌రెడ్డి, కైపు శ్రీనివాసరెడ్డి, రమాదేవి దంపతుల కుమార్తె పూజిత రెడ్డి వివాహ వేడుకకు బూర్గంపాడు మండలం మాజీ జెడ్‌పిటిసి కామిరెడ్డి శ్రీలత, రామకొండా రెడ్డి దంపతులు హాజరయ్యారు. ఈసందర్భంగా నవ వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వారి దాంపత్య జీవితం సుఖ సంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం ఉప సర్పంచ్ యారం పున్నారెడ్డి, సురేష్ రెడ్డి, మేడం లక్ష్మీనారాయణరెడ్డి, బత్తుల రామకొండారెడ్డి, పేరం రామకొండారెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ వెంకటరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

ప్రజాపక్షం/కారేపల్లి: భాగ్యనగర్ తండా గ్రామ పంచాయితీ కార్యాలయంలో 109వ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సర్పంచ్ బానోత్ హీరాలాల్ ఆధ్వర్యంలో ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా సర్పంచ్ హీరాలాల్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండి రాణించాలని అన్నారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు సుమా, పద్మ, జ్యోతి, గాంధీ, నాగేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శి అనిల్ కుమార్, అంగన్ వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

మాదారంలో ఎంపీడీవో విస్తృత పర్యటన

ప్రజాపక్షం/కారేపల్లి: గ్రామ అభివృద్ధి పనులను పరిశీలించేందుకు మాదారం గ్రామంలో ఎంపీడీవో పి శ్రీనివాస్ విస్తృతంగా పర్యటించారు. గ్రామంలోని పలు వార్డులను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఈసందర్భంగా సర్పంచ్ అజ్మీర ఉమ నరేష్, ఉప సర్పంచ్ బానోత్ మంగలతో కలిసి పంచాయితీ కార్యదర్శి విజయ్ గ్రామంలోని పలు పనులను వివరించారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న సర్పంచ్ దంపతులు అజ్మీర ఉమ, నరేష్‌ను ఎంపీడీవో ప్రత్యేకంగా అభినందించారు. సెలవు దినంలో కూడా గ్రామాలను సందర్శించి ప్రజా సమస్యలను తెలుసుకోవడం అభినందనీయమని గ్రామ నాయకులు కొనియాడారు. ఈకార్యక్రమంలో సౌందర్య, నగేష్, బానోత్ కోటేష్, వంగుటోత్ వీరన్న, పాల్తియా వెంకన్న, బర్మాత్ గోవిందు, పాప తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం కథనాలపై నిఘావర్గాల ఆరా?

- ఎన్నికల ఆడిట్‌లో అవకతవకలు జరిగినట్లు గుర్తింపు
- కోడ్ ఉల్లంఘనలో అధికారుల తీరుపై వివరాల సేకరణ
- అప్పుడే రిటర్న్స్ పొందుతున్న కౌన్సిలర్లపై నిఘా ఏర్పాటు

ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఇటీవల జరిగిన ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికలలో ప్రజాస్వామ్యాన్ని కూని చేయడం, ఎన్నికల ఆడిట్‌లోని అవతవకలపై ప్రజాపక్షం ప్రచురించిన వరుస కథనాలపై నిఘా వర్గాలు స్పందించాయి. ఏదులాపురం మున్సిపాలిటీలోని ఓ ఉన్నత స్థాయి అధికారిని తన ఛాంబర్‌లో కలిశాయి. ఆడిట్ విభాగంలో అభ్యర్థుల నుంచి ఎటువంటి వివరాలను తీసుకుంటున్నారని, ప్రశ్నించారు. అక్కడి నుంచి నేరుగా కొందరు అభ్యర్థులను కలిసి ఆడిట్‌లో పెట్టిన ఖర్చులు సరి చేయడం కోసం కొంత డబ్బును ఇచ్చినట్లు వారి ద్వారా తెలుసుకున్నారు. అలాగే ఎన్నికలలో డబ్బు ప్రభావంపై సైతం ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వీటన్నింటిని క్రోడికరించి, ప్రభుత్వానికి నివేదికను పంపించినట్లు సమచారం.

కొందరు కౌన్సిలర్లపై నిఘా...

అప్పుడే రిటర్న్స్ మొదలైన కొందరు కౌన్సిర్లపై నిఘా వర్గాలు ప్రత్యేక నిఘాను ఏర్పరిచాయి. వారి వద్దకు ఎవరు వచ్చి కలుస్తున్నారు. ఏ పని నిమిత్తం వారి వార్డుల్లో ఉన్న ఇన్‌లీగల్ ఇన్‌కమ్ సోర్స్ ఏంటనే దానిని తెలుసుకునే పనిలో పడ్డారు. వ్యాపారులు ఎందుకు కొందరు కౌన్సిలర్లను కలుస్తున్నారనే వివరాలను సైతం సేకరించినట్లు సమాచారం. ఏవైన నిబంధనలకు వ్యతిరేక విధనాలను చేయాలని అధికారులపై ఏమైన ఒత్తిడి తెస్తున్నారా? అంటూ రహస్య పరిశీలన చేస్తున్నారు. అలాగే కౌన్సిలర్లుగా గెలిచిన తర్వాత వారు ఎవరెవరిని కలుస్తున్నారనేది తెలుసుకుంటున్నట్లు విశ్వాసనీయ సమాచారం.

టిఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : టిఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం టిఎన్‌జీవోస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలను మేయర్ పునుకొల్లు నీరజ, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి పొంగులేటి మాధురి, కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల, టిజిఈజెఎసి రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఏలూరి శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సమాజాభివృద్ధిలో, పరిపాలనలో మహిళా ఉద్యోగులు పోషిస్తున్న పాత్రను ఈ సందర్భంగా వారు కొనియాడారు. విధి నిర్వహణలో మహిళలకు ఎదురవుతున్న సవాళ్లు, హక్కుల గురించి చర్చించారు. మహిళా ఉద్యోగులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొణిదెన శ్రీనివాసరావు, మహిళా విభాగం నాయకులు లలిత కుమారి, రాధికారెడ్డి, విజయ, మృదుల, సుబ్బమ్మ, లావణ్య, శ్రావణి, పద్మ, రాంబాయి తదితరులు పాల్గొన్నారు.

టిజివోస్ ఆధ్వర్యంలో...

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను టిజీవో భవనం నందు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిజివో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, స్థానిక కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ వేడుకలు జరుపుకోవడమే కాకుండా మహిళలకు సమాన వేతనం, విద్య, రక్షణ కల్పించడమే ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. పలువురు మహిళా అధికారులను సన్మానించారు. శ్రీసత్యసాయి వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేసి అన్నదానం నిర్వహించారు. మహిళా ఉద్యోగులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత, టిజీవో మహిళా కార్యదర్శి సుధారాణి, టిజివో జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు, కార్యదర్శి మోదుగు వేలాద్రి, హౌజ్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి విజయ్‌కుమార్, మహిళా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎం. విజయకుమారి, మహిళా గెజిటెడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సొంతింటి కల సాకారం

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

ప్రజాపక్షం/మణుగూరు: పేద ప్రజలకు సొంత ఇంటి కల సాకారం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మణుగూరు మండలం పీకే1 సెంటర్ ప్రాంతంలో ఆదివారం నిర్వహించిన మణుగూరు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు కురం రవి నూతన ఇందిరమ్మ ఇంటి శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని వారితో కలిసి గృహ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. పేద ప్రజలకు సొంత ఇల్లు కల సాకారం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ సంతోష్, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మండల అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, మణుగూరు మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సిరియాల చైతన్య నాయుడు, 14 టైర్ యూనియన్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, పోలమూరి రాజు, రామ్ రెడ్డి, బానోతు లక్ష్మణ్ , చింతల కృష్ణ, బొగ్గు ముఠా అధ్యక్షులు నీరుడు రాంబాబు, పాతూరి వెంకన్న, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పద్మ, శ్యామల, నాగమణి, స్వరూప, మంగా, జీవి, శ్రీను, రేసు ఉప్పయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చెరుకు రసం స్టాల్ ప్రారంభం

ప్రజాపక్షం/అశ్వాపురం: మండలంలోని మొండికుంట రాజీవ్ సెంటర్ నందు బైక్ మెకానిక్ చల్లంగి రాము మాతృమూర్తి చల్లంగి మంగమ్మ నూతనంగా ఏర్పాటు చేసిన మణికంఠ చెరుకు రసం స్టాల్‌ను ఆదివారం మొండికుంట సర్పంచ్ మర్రి సంధ్య ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు మంగమ్మకు చెందిన చెరుకు రసం స్టాల్‌ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు రామగిరి శశిరేఖ, గ్రామ పెద్దలు పంపన మధు, తాటిపాముల ఐలయ్య, రామగిరి భాస్కర్, పసుల లింగయ్య, దారపు శ్రీను, పాయం ఎర్రయ్య, మేడిపల్లి రాజేష్, నగునూరి దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ తీరు మామూ(ళ్లే)లే..!

- మద్యం మత్తులో పల్లెలు
- సిండికేట్ చెప్పిందే వేదం
- వైరా ఎక్సైజ్ పరిధిలో సిండికేట్ దందా
- మూడు క్వార్టర్లు ఆరు పుల్లులుగా
- వైరాలో చేతులెత్తేసిన ఎక్సైజ్‌శాఖ
- నిబంధనలను గాలికి వదిలేసిన మద్యం వ్యాపారులు

ప్రజాపక్షం/వైరా: వైరాలో మద్యం వ్యాపారులు వారికి నచ్చినట్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. నిబంధనలు పాటించని వారిని నియంత్రించాల్సిన వారు మామూళ్ల పేరిట ప్రోత్సహిస్తుండడంతో దుకాణాల వద్ద నిబంధనలకు తూట్లు పడుతున్నాయి. ఖమ్మం జిల్లాలో ఎక్కడ లేని విధంగా వైరా ఎక్సైజ్ పరిధిలో మద్యం వ్యాపారులు సరికొత్త దందాకు తెరలేపారు. వైరా మున్సిపాలిటీలో మూడు వైన్‌షాపులు రెండు బార్ షాపులు ఉన్నాయి. వైరా ఎక్సైజ్ పరిధిలో కొణిజర్ల మండలంలో మూడు వైన్ షాపులు తల్లాడ మండలంలో నాలుగు వైన్‌షాపులు టెండర్లు దక్కించుకున్న వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి కొన్ని వైన్ షాపుల్లో రిటైల్ అంటూ మద్యం విక్రయిస్తున్నారు. మరికొన్ని వైన్ షాపుల్లో కేవలం బెల్టు షాపులకు మద్యం సరఫరా చేసేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. కొన్నిటికి దుకాణాలకు పర్మిట్ రూమ్‌లు కూడా లేవు అని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని వైన్ షాపులకు పర్మిట్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. కాని నిబంధన ప్రకారం వస్తువులు ఏర్పాటు చేయడంలో చేతులెత్తేశారు. ఇదంత ఎక్సైజ్ అధికారులు కనుసన్నల్లోనే జరుగుతున్న వారు తమకేటి పట్టనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మా సిండికేట్ బెల్ట్ దందాకు పై అధికారుల అండదండలు ఉన్నాయి. రాజకీయ నాయకులు సపోర్ట్ ఉంది అనే విధంగా కొందరు వైన్ షాపుల నిర్వాహకులు అంటున్న మాటలు ఇప్పుడు వాళ్ళ విమర్శలకు తావిస్తుంది. ఎక్సైజ్ అధికారుల పనితీరు పట్ల విమర్శలు వస్తున్న ఎవరే మనుకుంటే మాకేంటి ఆ దందాకు అడ్డుకట్ట ఏంది అనే ధోరణి వారిలో కనిపిస్తుంది. ఉన్నతాధికారుల అండదండలు రాజకీయ పలుకుబడితో సిండికేట్ బెల్టు వ్యాపారం నిర్వాహకులు విక్రమ్ తిప్పుతున్నారు.

బెల్ట్ సిండికేట్ దందాకు అధికారుల అండ...?

మద్యం వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి నడిపిస్తున్న మద్యం దందాకు అధికారులు అండదండలు మాకు ఉన్నాయి. వైన్స్ షాపుల్లో నామమాత్రపు తనిఖీలు మాత్రమే చేస్తారు. వారు తనిఖీలకు వస్తుంటే ముందుగానే మాకు సమాచారం అందుతుంది. సమాచారం అందిన వెంటనే బెల్ట్ షాపు నిర్వాహకులకు మేము సమాచారం అందిస్తాం. అప్పుడు అధికారులు వచ్చి తనికీలు చేస్తారు. ఏమి దొరకదు వెళ్లిపోతారు. ఇది అంతా మా మధ్య ఉన్న అంతరాంగిక ఒప్పందం అని పలువురు వ్యాపారులు బహిరంగంగానే చెబుతున్నారు. అధికారులు బెల్ట్ షాపులను నిర్వహణ కోసం చేతులు కలిపారా అభయం ఇచ్చారా అనేది కూడా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. బెల్టు షాపుల నిర్వహణకు అభయమిస్తూ పల్లెల్లో బెల్టు దుకాణాలకు ఊతమిస్తున్నారని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతి గ్రామంలో బెల్టు షాపుల నిర్వాహకుల దగ్గర నుంచి కూడా నెల నెల మామూళ్లు వైన్‌షాపు నిర్వాహకులు తీసుకుంటూ బెల్టు షాపుల కట్టడిని విస్మరిస్తున్నారు. బెల్టు షాపు నిర్వాహకుల వద్ద తీసుకున్న మామూలు ఎక్కడికి వెళుతున్నాయి. నిద్ర మత్తులో ఎక్సైజ్ అధికారులు జోగుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎందుకు బెల్టు షాపుల వైపు కన్నెత్తి చూడడం లేదు. ఎవరైనా ఫిర్యాదు చేసినా ముందే వారికి అధికారులే సమాచారం ఇస్తున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో ఎక్కడ లేనివిధంగా వైరా ఎక్సైజ్ అధికారుల తీరుపై సర్వత్ర విమర్శలు కూడా ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో ఎక్కడ లేనివిధంగా వైరా ఎక్సైజ్ అధికారుల తీరుపై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గ్రామాల్లో గల్లీకొక బెల్ట్‌షాపు ఏర్పాటు చేశారు. నిత్యం బెల్ట్ షాపుల్లోనే మద్యం మత్తుకి బానిస అవుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ కమీషనర్ బెల్టు సిండికేట్ వ్యాపారంపై దృష్టి సారించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల జాడేది...?

ఖమ్మం జిల్లాలో అప్పుడప్పుడు దాడులు చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల తనిఖీలు మచ్చుకు కూడా వైరా ఎక్సైజ్ పరిధిలో తనిఖీలు చేసింది కూడా కనిపించడం లేదు. అంతేకాకంపడా టాస్క్‌ఫోర్స్ సిబ్బంది తనిఖీలు కూడా పూర్తిస్థాయిలో చేసినట్లు కనిపించడం లేదు. ఒకవేళ వాళ్లు తనిఖీకలు వచ్చిన స్థానిక అధికారులు మద్యం వ్యాపారులకు ముందే సమాచారం ఇస్తున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ సిబ్బంది తనిఖీలు జాడ కనిపించకపోవడం టాస్క్‌ఫోర్స్ దాడులు తగ్గిపోవ దంతో వ్యాపారులు నిబంధనలు ప్రక్కన పెట్టి తమకు ఇష్టం వచ్చినట్లు చేసుకోవచ్చని అధికారులు మౌకిక ఆదేశాలిచ్చినట్లు బయట ప్రచారం జరుగుతుంది. ఇప్పటికైనా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, టాస్క్‌ఫోర్స్ ఉన్నతాధికారులు వైరా ఎక్సైజ్ పరిధిలోని బెల్ట్ సిండికేట్ వ్యాపారంతో నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మద్యం షాపులపై దాడులు చేసి వారికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు, మహిళలు కోరుతున్నారు. జిల్లాలో అడపాదడపా దాడులు చేసే ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల జాడ మచ్చుకు కనిపించడం లేదు. ఒక వేళ ఎక్కడైనా దాడులు చేసినా కేసులు ఎక్కడ కనిపించడం లేదు. అంతేకాకుండా టాస్క్‌ఫోర్స్ సిబ్బంది తనిఖీలు కూడా ఇక్కడ కనిపించడం లేదు.

ఘనంగా మహిళా దినోత్సవం

ప్రజాపక్షం/బూర్గంపాడు: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇరవెండి గ్రామ పంచాయితీలో మహిళలను గౌరవిస్తూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ వల్లూరిపల్లి వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి, వార్డు సభ్యులు, పంచాయితీ సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా గ్రామ అభివృద్ధిలో మహిళలు పోషిస్తున్న పాత్రను ప్రశంసిస్తూ వారిని అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ బాబురావు, ఉప సర్పంచ్ మహంకాళి రామారావు, రాధాకృష్ణ పాల్గొన్నారు.

40వ డివిజన్‌ను సందర్శించిన మేయర్

ప్రజాపక్షం/పాల్వంచ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక పేరుతో 99 రోజుల కార్యాచరణలో భాగంగా కొత్తగూడెం మునిసిపల్ కార్పోరేషన్ పాల్వంచలోని 40వ, డివిజన్‌ను మేయర్ మూడ్ గణేష్ ఆదివారం సంధర్శించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ అడుసుమిల్లి సాయిబాబాతో కలిసి డివిజన్‌లో పర్యటించారు. సమస్యలను గుర్తించారు. దుర్గంధం వెదజల్లుతున్న అటవీశాఖ కార్యాలయం సమీపంలోని చెత్తా చెదారంతో నిండిన స్థలాన్ని గుర్తించారు. వెంటనే స్థలాన్ని శుభ్రం చేయాలని పాల్వంచ డివిజన్ కార్యాలయ అధికారులను ఆదేశించారు. రహదారులకు ఇరువైపులా పేదలు చిరు వ్యాపారాలను నిర్వహిస్తుండటంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడుతూ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పలువురు మేయర్ దృష్టికి తీసుకొచ్చారు. సమస్యను పరిష్కరించటానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం డివిజన్‌లో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లోని సమస్యల పరిష్కారానికి ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చి 40వ, డివిజన్ అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, సిపిఐ నాయకులు శనగారపు శ్రీనివాసరావు, మల్లేష్, మున్సిపల్ ఏఈ రామ్, సానిటరీ ఇన్స్‌పెక్టర్ రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా పోలీస్ సిబ్బందికి ఘన సన్మానం

ప్రజాపక్షం/మణుగూరు: మణుగూరు పోలీస్ స్టేషన్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆదివారం సిఐ నాగబాబు, ఎస్సై నగేష్ కలిసి వారి తోటి మహిళ స్టాఫ్ ను శాలువాతో ఘనంగా సత్కరించి చిరు ప్రజెంటేషన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జ్యోతి, ఝాన్సీ నిరోష కళ్యాణి లను సత్కరించారు. ఈ సందర్భంగా సిఐ నాగబాబు మాట్లాడుతూ ప్రతి మహిళ ఆర్థికంగా బలపడాలని, సమాజంలో గౌరవంగా బతకాలని, మహిళలు అందరి ముఖంలో చిరునవ్వు ఉండాలన్నారు. మహిళా సాధికారత కోసం అహర్నిశలు కష్టపడదాం. అంటూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రతిభావంతులైన మహిళలకు సత్కారం

ప్రజాపక్షం/ఆళ్లపల్లి: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలకు పురస్కారాలు అందజేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆళ్లపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ వాసం సుస్మిత, డిఎల్‌ఎస్‌ఏపిఎల్‌వి గుండెబోయిన రామకృష్ణలు హాజరై, మాట్లాడుతూ మహిళలు గ్రామ స్థాయి నుండి దేశ స్థాయి వరకు ప్రతి రంగంలో ముందుండి రాణిస్తున్నారని అన్నారు. వ్యవసాయం నుండి రక్షణ రంగం వరకు, వైద్య, విద్య, రాజకీయాల్లో మహిళలు ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయితీ సెక్రెటరీ వల్లాల శిరీష, వాసం సుశీల, పిఈటి శైలజ, పానుగంటి మంగ, అన్నవరం పద్మ, కరకపల్లి మమత, చింతలత, జోగ సారమ్మ, వనపర్తి జయశ్రీ, ఆశా వర్కర్ సీత, బట్టు సావిత్రి, చింతకాయల సరిత, గొగ్గెల శిరీష, చిట్టి, గొగ్గెల విమల పాల్గొన్నారు.

10న టీపీటీఎఫ్ నిరసనకు పిలుపు

ప్రజాపక్షం/ఆళ్లపల్లి:గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని పాఠశాలల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 10న హైదరాబాద్‌లోని గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్)ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పండిట్, పీఈటీ పోస్టులను స్కూల్ అసిస్టెంట్‌లుగా ఉన్నతీకరించి వెంటనే పదోన్నతులు కల్పించాలని, కాంట్రాక్ట్ రెసిడెంట్ టీచర్లను రెగ్యులరైజ్ చేసి టైమ్ స్కేలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. బదిలీలు, పదోన్నతులు షెడ్యూల్ విడుదల చేయడం, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలను 10వ తరగతి వరకు అప్‌గ్రేడ్ చేయడం, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయడం వంటి సమస్యలను కూడా పరిష్కరించాలని కోరారు. మూడు దశల పోరాట కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఆశ్రమ పాఠశాలల ముందు నిరసనలు నిర్వహించగా, రెండో దశలో జిల్లా కలెక్టర్లు, ఐటీడీఏ కార్యాలయాల వద్ద వినతి పత్రాలు సమర్పించినట్లు తెలిపారు. సమస్యలు పరిష్కారం కోసం ఈనెల 10న కమిషనర్ కార్యాలయం ముందు నిరసన చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ప్రజాపక్షం/అశ్వాపురం: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం అశ్వాపురం మండలం ఆనందాపురం గ్రామంలో మహిళలకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ముర్రం సమ్మయ్య, ఉప సర్పంచ్ దేవనబోయిన మహేష్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు సేవలందిస్తున్న పలువురు మహిళలను సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఈసందర్భంగా గ్రామ కార్యదర్శి వేణు ప్రియా, ఏఎన్‌ఎం అద్దంకి రేవంతి, విఓఏ మన్యం సత్యవాణి, అంగన్వాడీ సీనియర్ టీచర్ మోతుకూరి జయమ్మ, వార్డు మెంబర్ పెద్దిబోయిన సౌందర్య, మిడ్ డే మీల్ వర్కర్ యాస వేణిలను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి, ముత్యాల నరసింహారావు, కాట్రాజ్ కొండలరావు, కటకం వెంకటేశ్వరరావు, వార్డు మెంబర్ సిద్ధి రవికుమార్, రావులపెంట రాము, తుడుం ఈదయ్యతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

మొండికుంట పంచాయితీని సందర్శించిన డిపిఓ

ప్రజాపక్షం/అశ్వాపురం: మొండికుంట గ్రామ పంచాయితీలో ఆదివారం జిల్లా పంచాయితీ అధికారి సుధీర్ పర్యటించారు. పంచాయితీలోని డంపింగ్ షెడ్‌లో ఉన్న వ్యర్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పాత్రికేయ మిత్రుడు మేడవరపు సుధీర్ పారిశుద్ధ్య కార్మికులకు రావలసిన 4 నెలల వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి సంధ్య, ఎంపీడీవో ముత్యాలరావు, వార్డు మెంబర్లు రామిడి శంభారెడ్డి, మూతి రమణి, రామగిరి శశిరేఖ, కొల్లు మంగమ్మ, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆసుపత్రి పారిశుధ్యంలో స్పష్టమైన మార్పు కనపడాలి

-అపరిశుభ్రతపై కలెక్టర్ ఆగ్రహం
-పారిశుధ్య నిర్వహణను పరిశీలించిన కలెక్టర్

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : వారం రోజుల్లో ఆసుపత్రి పారిశుధ్యంలో స్పష్టమైన మార్పు తీసుకు రావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఆదివారం ఖమ్మం జనరల్ ఆసుపత్రిలోని పారిశుధ్య నిర్వహణను 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. ఆసుపత్రి సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ కేంద్ర భవన నిర్మాణ పనులు, పార్కింగ్ స్థలం, ఆసుపత్రి పరిసరాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖమ్మం జనరల్ ఆసుపత్రికి నిబంధనల ప్రకారం 200 మంది పారిశుధ్య సిబ్బంది ఉన్నప్పటికీ ఆసుపత్రి పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్ఎంవోలు ఆసుపత్రి నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, సిబ్బంది హాజరుతో పాటు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయా లేదా అనేది క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఆసుపత్రి వద్ద పార్కింగ్ సక్రమంగా నిర్వహించేందుకు ఒక ఏజెన్సీని గుర్తించి బాధ్యతలు అప్పగించాలన్నారు. మార్చి 15 వరకు చేపట్టే ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్‌లో భాగంగా పారిశుధ్య నిర్వహణలో ఆసుపత్రిలో స్పష్టమైన మార్పు కనపడాలన్నారు. ఆసుపత్రిలో పనికి రాని పాత ఫర్నీచర్, ఎక్విప్‌మెంట్‌లను తొలగించాలని సూచించారు. వర్షాకాలంలో ఆసుపత్రి ప్రాంగణంలో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. టాయిలెట్స్ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ రామారావు, డిసిహెచ్ఎస్ రాజశేఖర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ నరేందర్, ఆర్ఎంవో రాంబాబు, రాజేంద్రప్రసాద్, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

-తనికెళ్ల సర్పంచ్ గడల కళావతి
-తనికెళ్లలో మహిళలకు క్రీడాపోటీలు

ప్రజాపక్షం/కొణిజర్ల : మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని తనికెళ్ల గ్రామసర్పంచ్ గడల కళావతిభాస్కర్ అన్నారు. మండల పరిదిలోని తనికెళ్లలో మహిళాదినోత్సవం సందర్భంగా గ్రామంలోని హైస్కూల్‌లో ఆదివారం మహిళలకు క్రీడాపోటీలు నిర్వహించారు. కుర్చీలాట, తాడు గుంజుడు, తాడాట, పరుగుందెం, లెమన్ స్పూన్, షాట్‌పుట్ ఆటలు ఆడించారు. యువతులు, మహిళలు ఈ క్రీడాపోటీల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తాడాటలో సర్పంచ్ టీమ్ గెలుపొందింది. ఆటల్లో గెలుపొందిన యువతులు, మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ కళావతి మాట్లాడుతు ఆటలవలన మహిళలందరు ఒకేచోట కలుసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. మహిళాదినోత్సవం రోజున మహిళలందరు కలిసిమెలిసి సంతోషంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈపోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో గడల భాస్కర్‌రావు, గడల జగపతి, అనంతోజు పుల్లయ్యచారి, లేడిబోయిన గోపాల్‌రావు, యాసా వెంకటేశ్వర్లు, పసుమర్తి సత్యనారాయణ, పెదమళ్ల పద్మినితిలకం, వార్డుమెంబర్లు పొట్లపల్లి సుధశ్రీ, పుప్పాల స్వాతి, ఇరుమళ్ల సుజాత, యాసా జ్యోతి, బాసా వెంకటేశ్వర్లు, లేడిబోయిన సైదులు, కొర్లకంటి గోపిశంకర్, మహిళలు యాసా తులిశమ్మ, పల్లని పిచ్చమ్మ, యాసా శ్రీదేవి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులను గౌరవిద్దాం

-వారి సేవలు మరువలేనివి
-కట్టా స్వరూపరాణి

ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీ ఐదో వార్డు కౌన్సిలర్ కట్టా స్వరూపరాణి ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వారి ఇంటి వద్ద పారిశుధ్య కార్మికులతో కలిసి మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి తినిపించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు స్వీట్ బాక్సులను పంపిణీ చేసి ఆర్థిక చేయూత అందించారు. అనంతరం కౌన్సిలర్ కట్టా స్వరూపరాణి మాట్లాడుతూ సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, రాజకీయం వ్యాపారం వైద్యంతో పాటు నాసా లాంటి పరిశోధనా కేంద్రంలో కూడా మహిళలు దూసుకుపోతున్నారని ఆమె అన్నారు. పారిశుధ్య కార్మికులను మనం పూజించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, పారిశుధ్య కార్మికుల వలనే మనమంతా ప్రశాంత వాతావరణంలో ఉంటున్నామని వారిని గౌరవించాలని ఆమె అన్నారు. పారిశుధ్య కార్మికులు లేకపోతే ఎక్కడ శుభ్రత కనిపించదని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పారిశుధ్య కార్మికుల మధ్య చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని కట్టా స్వరూపరాణి అన్నారు. ఈ కార్యక్రమంలో సామ్రాజ్యం, బత్తుల రాణి, కుమారి, లీల, శైలజ, వేముల లీల, వెంకటమ్మ, ఉపేందర్, సుందరి, కవిత, బత్తుల సామ్రాజ్యం, అరుణ, రమణ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

పేద ముస్లిం కుటుంబాలకు నిత్యావసరాల పంపిణీ

ప్రజాపక్షం/సత్తుపల్లి: జమాతే ఇస్లామి హింద్ సత్తుపల్లి శాఖ వారి ఆధ్వర్యంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని జమాతే ఇస్లామి హింద్ పట్టణ అధ్యక్షులు మున్వర్ ఖాన్ నివాసంలో ఆదివారం పేద ముస్లిం కుటుంబాలకు నిత్యవసర సరుకుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిఎమ్మెల్యే రాగమయి హాజరై పేదలకు నిత్యవసరాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ ఈ నెలలోనే ఒకే నెలలో క్రిస్టియన్స్ ఉపవాసాలు, ఉగాది, రంజాన్ ఉపవాసాలు ఉండటం గొప్ప విషయమన్నారు. మున్వర్ ఖాన్ మాట్లాడుతూ పేదలకు నిత్యవసరాలు ప్రతి సంవత్సరంలానే ఈ సంవత్సరం కూడా అందించటం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయిని, పుర చైర్మన్ రెహానా కమల్ పాషా, వైస్ చైర్మన్ సుమలతలను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ ఎండి రెహనా కమల్ పాషా, వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత వేణు, కౌన్సిలర్లు పరస మానస రాము, నసీమా షరీఫ్, జమాతే ఇస్లామి హింద్ మహిళా విభాగం అధ్యక్షురాలు దౌల తునిసా బేగం, జామే మస్జిద్ అధ్యక్షులు జనాబ్ షేక్ నాయబ్ రసూల్, అల్ మేవా రాష్ట్ర అధ్యక్షులు జనాబ్ ఆదిల్ షరీఫ్, జమాతే ఇస్లామి హింద్ ఉపాధ్యక్షులు అమీరుద్దీన్, జానీ, నజీర్, మౌలానా షఫీ , భాష తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి మినీ సరస్ మేళా

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : నేటి నుంచి ఈనెల 14 వరకు ఆరు రోజుల పాటు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, నాబార్డ్ సంయుక్తంగా మినీ సరస్ మేళాను నిర్వహించనున్నాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరు రోజుల పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని స్వయం సహాయక సంఘాల సభ్యులతో తయారు చేసిన ఉత్పత్తులు, ప్రదర్శన ఉంటుందన్నారు. ఇల్లందు క్రాస్ రోడ్డు టిఎన్‌జీవోస్ ఫంక్షన్ వెనక కూరగాయల మార్కెట్ పక్కన ఉన్న హెల్త్ మార్కెట్‌లో ఉదయం తొమ్మిది గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు మేళాలో ప్రదర్శన ఉంటుందని తెలిపారు. మినీ సరస్ మేళాను జిల్లాలోని ప్రతి ఒక్కరూ సందర్శించి ఉత్పత్తులు కొని స్వయం సహాయక సంఘాల సభ్యులను ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

ప్రజాపక్షం/ రఘునాథపాలెం : ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ముమ్మరంగా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. 99 రోజులు కార్యాచరణలో భాగంగా ఈనెల ఆరు నుంచి 15 వరకు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ చేపట్టారు. అందులో భాగంగా ఆదివారం గ్రామాల్లో రహదారుల వెంబడి ఉన్న చెత్తాచెదారాన్ని, డ్రైనేజీలను శుభ్రం చేశారు. గ్రామంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను శుభ్రం చేశారు. పలు గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలకు సంబంధించి అవగాహన ర్యాలీ నిర్వహించారు. డంపింగ్ యార్డులో చుట్టు పక్కల శుభ్రం చేశారు. విద్యుత్ సమస్యలను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగులకు సన్మానం

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఖమ్మం ఆర్టిసి డిపోలో మహిళా ఉద్యోగులను సన్మానించారు. ఆదివారం ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్ అధ్యక్షతన జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా జిల్లా శిశు సంక్షేమ శాఖాధికారి వెల్పుల విజేత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖమ్మం డిపోలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగుల సేవలను ప్రశంసిస్తూ అభినందించారు. సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ కుటుంబ బాధ్యతలను కూడా సమన్వయం చేసుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. అనంతరం డిపోలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు వెల్పుల విజేత చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. బస్టాండ్‌ను పరిశుభ్రంగా ఉంచుతున్న మహిళా స్వీపర్లను ప్రత్యేకంగా గుర్తించి శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ గౌతమి, ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజాపక్షం/ ఎర్రుపాలెం : మండల పరిధిలోని జమలాపురం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్ తుళ్లూరు నిర్మలకుమారిని గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్మలకుమారి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో తమ సత్తా చాటేవిధంగా ఆత్మవిశ్వాసంతో పనిచేయాలన్నారు. ప్రభుత్వాలు అన్ని విధాలుగా మహిళలకు కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని విజయాలను సాధించాలన్నారు. రాజకీయ రంగంలో ఉద్యోగ అవకాశాలలో మహిళలకు ప్రభుత్వాలు రిజర్వేషన్లు కల్పించిందని వాటిని సద్వినియోగం చేసుకుని విజయాలు సాధించాలన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయ, వైజ్ఞానిక రంగాల్లో తమ ప్రతిభను చాటాలన్నారు. అంగన్‌వాడీ, వైద్య, ఆశ, పారిశుధ్య, పంచాయతీ, మహిళా సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

4వ వార్డులో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఏదులాపురంమున్సిపాలిటీ 4వ వార్డులో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని, స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌ను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చేపట్టిన పారిశుధ్య కార్యక్రమాలను కమిషనర్ మున్వర్‌అలీ ప్రత్యేకంగా పరిశీలించారు. అలాగే మహిళా దినోత్సవం సందర్భంగా 6వ వార్డు లో కౌన్సిలర్ శివదేవి ఆధ్వర్యంలో వార్డుకు సంబంధించిన పారిశుద్ధ్య మహిళా సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆర్ఐ శ్రీధ్ రెడ్డి, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు కిరణ్, శ్రీనివాస్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గర్భాశయ క్యాన్సర్ నిర్మూలనకు హెచ్‌పివి టీకా ఓ వరం

- అవగాహనతో ప్రాణాంతక వ్యాధులను జయించవచ్చు
- మహిళల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- వ్యాక్సినేషన్ ప్రోగ్రాం ప్రారంభించిన ఎంఎల్‌ఏ

ప్రజాపక్షం/కొత్తగూడెం : బాలికల ఆరోగ్య పరిరక్షణతోనే సమాజం సురక్షితంగా ఉంటుందని, బాలికలకు అందించే గర్భాశయ క్యాన్సర్ నిర్మూలనకు హెచ్‌పివి టీకా ఓ వరం అని కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలికలను గర్భాశయ కంఠ క్యాన్సర్ నుండి రక్షించేందుకు ప్రభుత్వం చేపట్టిన హెచ్ పి వి టీకా కార్యక్రమాన్ని ఆదివారం ఆయన కొత్తగూడెం ప్రభుత్వ ప్రధానాస్పత్రిలో కలెక్టర్ అంకిత్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంఎల్‌ఏ మాట్లాడుతూ కాన్సర్ వంటి మహమ్మారిని ప్రాథమిక దశలోనే నివారించేందుకు ఈ టీకాలు ఎంతగానో ఉపయోగపడతాయని, దీనిపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. జిల్లాలో అర్హులైన బాలికలు అందరికీ ఈ టీకాలు అందేలా వైద్య ఆరోగ్యశాఖ పకడ్బందీ చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ మూఢ నమ్మకాలను వీడి శాస్త్రీయ పద్ధతుల్లో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మహిళల సంక్షేమం కోసం యంత్రాంగం ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. రాధా మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సమస్యల పరిష్కారానికి పెద్దపీట

- సింగరేణి సిఎం అండ్ ఎండిని కలిసిన ఎంఎల్‌ఏ

ప్రజాపక్షం/కొత్తగూడెం : సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున కృషి చేయాలని సింగరేణి సంస్థ సి అండ్ ఎండి బుద్ధ ప్రకాష్ జ్యోతిని కొత్తగూడెం శాసన సభ్యులు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు కోరారు. ఈ మేరకు సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఈ మేరకు కలిసిన ఆయన పలు సమస్యలపై ఆయనకు వివరించారు. కొత్త కోల్‌బ్లాక్ సాధన, కార్మికుని సొంతింటి పథకాన్ని అమలు చేసి ప్రతీ కార్మికునికి రూ.30 లక్షల వడ్డీ లేని రుణాన్ని ఇవ్వాలని కోరారు. కోల్ ఇండియా మాదిరిగా కార్మికుల ఇన్‌కం టాక్స్‌ను సంస్థే చెల్లించాలన్నారు. అనారోగ్య కారణాల వల్ల కార్మికులు చాలా మంది మెడికల్ బోర్డుకు దరఖాస్తులు చేసుకుని చాలా కాలం అవుతోందని, నేటికి కూడా కాలయాపన చేస్తూ కార్మికులను యాజమాన్యం ఇబ్బందుల పాలు చేస్తోందన్నారు. ఏసిబి విచారణతో సంబంధం లేకుండా పత పద్ధతిలోనే మెడికల్ బోర్డు నిర్వహించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమానం వేతనం చెల్లించాలని, పదవీ విరమణ పొందిన కార్మికులకు ఫెన్షన్‌ను పెంచాలని కోరారు. నూతనంగా ఏర్పడిన కొత్తగూడెం కార్పోరేషన్ పరిధిలో మౌళిక వసతుల కల్పనకు, చుట్టు ప్రక్కల గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి కొత్తగూడెం అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, సంగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఐటియూసి) కేంద్ర కార్యదర్శి వంగా వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచలో హెచ్‌పివి వ్యాక్సిన్ ప్రారంభం

ప్రజాపక్షం/పాల్వంచ : బాలికల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం పంపిణి చేసిన హెచ్‌పివి (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్ కార్యక్రమాన్ని జిల్లా వైద్యాధికారి తుకారాం రాథోడ్ ఆదివారం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభించారు. అనంతరం 14 నుండి 15 సంవత్సరాల లోపు వయసు గల బాలికలకు వ్యాక్సిన్ ఇచ్చారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, బాలికల ఆరోగ్య రక్షణకై ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తున్నదని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్భంగా ప్రభుత్వం మహిళలకు శుభవార్త చెప్పిందన్నారు. ఉచితంగా వ్యాక్సిన్ పంపిణీకి శ్రీకారం చుట్టిందని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్‌లో మహిళలను తీవ్రంగా ప్రభావితం చేసే గర్భాశయ క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి రక్షించిందుకు హెచ్‌పివి వ్యాక్సిన్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ముందస్తు నివారణ కోసం వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 10 వేలకు పైగా బాలికలను గుర్తించామని అన్నారు. అందరకి టీకా ఇవ్వటం జరుగుతుందని చెప్పారు. సర్వైకల్ క్యాన్సర్‌ను ఓడించాలంటే 14 సంవత్సరాలు నిండిన అమ్మాయిలకందరికి టీకా అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం 2024 సంవత్సరంలో 80 వేలకు పైగా సర్వైకల్ కేసులు ఉన్నట్లు తెలుస్తోందని. దానిలో 42 వేలకు పైగా స్త్రీలు క్యాన్సర్‌తో మృతి చెందారని తెలిపారు. దీనిని నివారించాలంటే హెచ్‌పివి వ్యాక్సిన్ తీసుకోవాలన్నారు. జిల్లాలో 43 మందికి ఈ వ్యాధి ఉన్నట్లు తెలుస్తోందన్నారు. ఈ రోజు నుండి అన్ని సిహెచ్‌సిలు, జిజిఎస్‌లలో జిల్లా వ్యాప్తంగా 8 సెంటర్‌లలో నెల రోజుల పాటు ఉదయం 8 నుండి మద్యాహ్నం 12 గంటల వరకు టీకాలు ఇస్తామని, కావునా 14 నుండి 15 లోపు బాలికలు ముందుగా ఆధార్ కార్డుతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. నెల రోజుల తరువాత నుండి 24 గంటల వైద్య సదుపాయం కలిగిన ప్రాథమిక ఆసుపత్రులలో రెండు నెలలు అందుబాటులో ఉంచుతామని స్పష్టంచేశారు. అనంతరం మూడు నెలల తరువాత అన్ని ఆసుపత్రులలో సాధారణ టీకాల స్థానంలో అన్ని సమయాలలో ఇవ్వటానికి నిర్ణయం తీసుకోవటం జరిగిందని తెలిపారు. అన్ని గ్రామాలలో ఏఎన్‌ఎంల ద్వారా బుధవారం, శనివారాలలో అన్ని చోట్ల వ్యాక్సిన్ ఇస్తారని అన్నారు. మూడు నుండి 10 వేయిల ఖరీదైన వ్యాక్సిన్‌ను ప్రభుత్వం ఉచితంగా పంపిణి చేస్తున్నదని పేర్కొన్నారు. టీకా తీసుకొన్న వారు ఒక అరగంట విశ్రాంతి తీసుకోవాలని, ముందుగా భోజనం చేసి రావాలన్నారు. గర్భిణిలు, ఇంతకు ముందు టీకా తీసుకొన్నవారికి అవసరం లేదన్నారు. కుటుంబ సభ్యుల అంగీకారంతోనే వ్యాక్సిన్ ఇస్తామని అన్నారు. దీనితో ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్‌లేవని అన్నారు. కావునా ప్రజలు ఈ వ్యాక్సిన్‌పై విస్తతమైన ప్రచారం చేయాలని కోరారు. ముందుగా ఆశా కార్యకర్తలు గర్భాశయ క్యాన్సర్ నివారణ, వ్యాక్సిన్ ఉపయోగాలపై చేసిన నృత్య ప్రదర్శన ఆకట్టుకొన్నది. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ రవిబాబు, ఆసుపత్రి సూపరింటెండెంట్ రాంప్రసాద్, వైద్యులు సోమరాజుదొర, భాగ్యలక్ష్మి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుట్ట వెంకన్న స్వామికి పసుపుకొట్టి తలంబ్రాలు

ప్రజాపక్షం/పాల్వంచ : పాల్వంచ శ్రీనివాసకాలనీ గుట్టపై స్వయంభూగా వేలసిన శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలచే ఆదివారం పసుపు కొట్టి అత్యంత వైభవోపేతంగా తలంబ్రాలు కలిపారు.ముందుగా ఆలయ అర్చకులు తోలేటి నగేష్‌శర్మ, ఆరుట్ల ఫణిరాజా చార్యులచే స్వామి వారికి మంగళ స్నానం, సహస్రనామార్చన జరిపించారు.అనంతరం స్వామివారి పాదాల మండపం వద్ద వెంకన్నస్వామి పూజలు నిర్వహించి మహిళా భక్తులు రోలు, రోకలికి పూజలు చేసి పసుపు కొమ్ములు కొట్ట బియ్యంలో కలిపి గోవింద నామాలను స్మరిస్తూ, జపిస్తూ తలంబ్రాలు కలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసగిరి శ్రీవేంకటేశ్వర స్వామి సేవాట్రస్ట్ చైర్మన్ కొత్త వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఆరుట్ల లక్ష్మణాచారి, భక్త సమాజ మండలి అధ్యక్ష, కార్యదర్శులు ఊకె భద్రయ్య, తాటికొండ శ్రీలత, పిట్టా లక్ష్మారెడ్డి, వంకధారు నరసింహ కుమార్, ఏటుకూరి నరేష్, విజయలక్ష్మి, శివ, పర్శక కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజాపక్షం/ములకలపల్లి: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అంకిత మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మహిళలు ఆటపాటలతో ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలను ప్రోత్సహిస్తూ 6 కేటగిరీలలో ఎంపికైన 10 మంది వీఓఏలకు ఉత్తమ పురస్కారాలను ఏపీఎం, మండల సమాఖ్య పాలక వర్గ సభ్యులు, సీసీలు కలిసి అందజేశారు. అవార్డు పొందిన మహిళలను ఈ సందర్భంగా ఘనంగా అభినందించారు. అదే విధంగా చౌటిగూడెంకు చెందిన తానం లత రాష్ట్ర స్థాయి ఉత్తమ మహిళా అవార్డుకు ఎంపిక కావడం గర్వకారణమని నాయకులు తెలిపారు. అలాగే మండల సమాఖ్య అధ్యక్షురాలు సోయం సుజాత ఈనెల 10న ఢిల్లీలో జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి మండలం తరపున హాజరవుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, సమాఖ్య నాయకులు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా భద్రకాళి సమేత వీరభద్రస్వామి ప్రతిష్ఠామహోత్సవం

ప్రజాపక్షం/జూలూరుపాడుః జూలూరుపాడు మండలం బేతలపాడు గ్రామంలో భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ప్రతిష్ఠా మహోత్సవం లో వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ అమ్మ భద్రకాళి, వీరభద్ర స్వామి ఆశీస్సులు వైరా నియోజకవర్గం ప్రజలకు ఈ రాష్ట్ర ప్రజలకు ఎల్లపుడు ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడి పంటలతో, ధాన్యాలతో తులతూగాలని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మండలం అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, ఫాక్స్ మాజీ అధ్యక్షులు లేళ్ళ వెంకటరెడ్డి , మాజీ ఎంపీటీసీ మధుసూదన్ రావు, మండల ఉపాధ్యక్షులు లకావత్ లచ్చు నాయక్, ఓబీసీ సెల్ అధ్యక్షులు గోపు రామకృష్ణ, హరి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు 100శాతం రాయితీతో కూరగాయ విత్తనాలు

ప్రజాపక్షం/కూసుమంచి: రైతులకు ప్రోత్సాహం కల్పిస్తూ ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో 100 శాతం రాయితీతో కూరగాయల విత్తనాలను అందజేస్తున్నట్లు ఉద్యాన అధికారి పి అపర్ణ తెలిపారు. రైతులు తమ పొలాల్లో కూరగాయల సాగు చేపట్టి అదనపు ఆదాయం పొందేందుకు ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ పథకం ద్వారా టమాటో, వంగ, బెండ, పాలకూర, తోట కూర వంటి ఐదు రకాల కూరగాయల విత్తనాలను చిరు సంచుల రూపంలో ఉచితంగా అందజేస్తారన్నారు. ఒక రైతుకు ఒక యూనిట్ ఇవ్వబడుతుందని, ఇందులో సుమారు 60 గ్రాముల విత్తనాలు ఎండి సుమారు 0.20 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. కూరగాయల సాగు ద్వారా రైతులు తక్కువ ఖర్చుతో మంచి లాభాలు పొందవచ్చని, ఇంటి అవసరాలకు కూడా తాజా కూరగాయలు లభిస్తాయని పేర్కొన్నారు. కావలసిన రైతులు వెంటనే ఉద్యాన శాఖను సంప్రదించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

నియోజకవర్గ ప్రజలకు ఏ సమస్య ఉన్నా తీరుస్తా..

-మాజీ ఎంఎల్‌ఏ కందాళ

ప్రజాపక్షం/కూసుమంచి: పాలేరు నియోజకవర్గ ప్రజలకు సమస్య అని తెలిస్తే వెంటనే సాయం చేస్తానని పాలేరు మాజీ ఎంఎల్‌ఏ కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సిఎస్ఐ ఇమ్మానియేట్ చర్చి నందు మాజీ ఎంఎల్‌ఏ కందాళకి సంఘస్తులు ఘనంగా సన్మానం చేశారు. ఎంఎల్‌ఏగా ఉన్న సమయంలో కూసుమంచి పాస్ట్రేట్ పరిధిలోని ఐదు సంఘాలకు రూ 5లక్షలు ఆర్థిక సాయం అందించడంతో ఆయా గ్రామాల చర్చల నిర్మాణాలను చేపట్టిన అనంతరం మాజీ ఎంఎల్‌ఏ కందాలకు కృతజ్ఞతా భావంతో సంఘస్తులు భారీ స్వాగతం పలికి పూలు చల్లుతూ ప్రదర్శనగా చర్చిలోకి తీసుకెళ్లారు. అనంతరం పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు. ఈసందర్భంగా మాజీ ఎంఎల్‌ఏ కందాళ మాట్లాడుతూ ఆపద సమయంలోనైనా ప్రజలకు సమస్యలు వస్తే వెంటనే స్పందిస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో కోదాడ గ్రూప్ ఛైర్మన్ రెవరెండ్ రమేష్, కూసుమంచి పాస్ట్రేట్ ఛైర్మన్ రెవరెండ్ శ్రీనివాస్, ట్రైజరర్ సరిత, సెక్రటరీ జనార్దన్, సంఘ పెద్దలు, కూసుమంచి బిఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శి వేముల వీరయ్య, ఎండి ఆసీపాషా, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఎదుగుదల అభివృద్ధికి నాంది

-మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ
-వైరా మున్సిపాలిటీలో ఘనంగా మహిళా దినోత్సవం

ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నందు ప్రపంచ మహిళా దినోత్సవం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మహిళా దినోత్సవం కార్యక్రమంలో కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈస ందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అనేక రకాల సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జనాభాలో సగభాగం ఉన్న మహిళలు అన్ని రంగాల్లో పోటీపడుతూ ముందుకు పోతున్నారని మరింత అభివృద్ధి చెందాలని ఆదర్శంగా ఉండాలని ఆమె అన్నారు. మహిళలు సమాజ అభివృద్ధికి కీలక శక్తిగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు మాదినేని సునీత, తిరుపతి శివకుమారి, ముళ్ళపాటి విజయలక్ష్మి, నల్లమోతు శైలజ, బత్తుల సుమతి, గోరింట్ల శ్రీదేవి, చింతనిప్పు సులోచన, వుండ్రు వరలక్ష్మి, కమీషనర్ గురులింగం, మెప్మా టిఎంసి బండారుపల్లి వెంకటేశ్వర్లు, శానిటరీ ఇన్స్‌పెక్టర్ వీరన్నన, మున్సిపాలిటీ సిబ్బంది, మెప్మా ఆర్‌పిలు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజాపక్షం/పాల్వంచ: పాల్వంచలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు శక్తిగా ఉంటే సమాజం అత్యంత శక్తివంతంగా తయారవుతుందని వక్తులు అన్నారు. ఎన్నో కష్టాలను పంటి బిగువను అదిమిపట్టుకొని కుటుంబ భారాన్ని మోస్తూ ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.

– మహిళా భద్రతకు కఠిన చట్టాలు అమలు చేయాలి : రోజు రోజుకు సమాజంలో మహిళలపై ఏదో ఒకచోట అఘాయిత్యాలు, అవమానాలు జరుగుతున్నాయని స్వచ్ఛందసేవా సంస్థ అధినేత ఎం. ఉమా, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు వివేకసింధులు ఆందోళన వ్యక్తం చేశారు. భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సంఘం వర్కింగ్ ప్రసిడెంట్ అధ్యక్షతన సిపిఐ కార్యాలయం చంద్రా రాజేశ్వరరావు భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా అతిథులు మాట్లాడుతూ మానవ సమాజంలో నాటి నుండి నేటి వరకు మహిళలే ప్రధాన పాత్ర అన్నారు. మానవ పురోగతికి, సమాజ అభివృద్ధికి మహిళలు చేసే త్యాగం చాలా గొప్పదని చెప్పారు. అనంతరం నూతనంగా ఎన్నికైనా మహిళా సర్పంచ్‌లను, మున్సిపాలిటి కార్పోరేషన్ కార్పోరేటర్‌లను షీల్డ్‌లు, శాలువాలు, పూలబొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకులు ఎండూరి ప్రభావతి, కమటం ఈశ్వరమ్మ, రేగు హేమలత, శాంతి, పగిడిపల్లి ఆదిలక్ష్మి, హెలీనా, సోనారి, బి. రమణ, సర్పంచ్‌లు సోడె వెంకటరమణ, వజ్జా క్రిష్ణవేణి, జర్పుల సంధ్య, బి. సరస్వతి, భూక్యా ఝాన్సీ, నిషారాణి, అజ్మీరా మహేశ్వరి, బానోత్ లక్ష్మి, కార్పోరేటర్ నామా కీర్తి, నాయకులు తదితరులు పాల్గొన్నారు. ముందుగా ప్రజా నాట్యమండలి కళాకారుల సంఘం జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు, కేలోత్ క్రిష్ణ, అల్లి వెంటేశ్వర్లు, హెచ్. వెంకన్న, కొత్తపల్లి రామారావు, తాటి నాగరాజులు మహిళల త్యాగాలపై పాటలు పాడారు.

– పోలీస్ స్టేషన్‌లో : పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్‌లో పాల్వంచ సబ్ డివిజన్ అధికారులతో కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా డిఎస్‌పి సతీష్ కుమార్ మాట్లాడుతూ మహిళలు శక్తివంతంగా ఉంటే సమాజం, దేశం అత్యంత శక్తివంతంగా తయారు అవుతుందని అన్నారు. పోలీస్ స్టేషన్‌లో రిసెప్షన్ విధులు, కోర్టు డ్యూటి ఆఫీసర్, రైటర్, పెట్రోలింగ్, బ్లూకోట్స్, సైబర్ వారియర్స్, షీటీమ్స్, సైబర్ క్రైమ్‌లపై అవగాహన, ముఖ్యమైన ప్రదేశాలలో బందోబస్తు బాధ్యలను మహిళా పోలీసులు అవలీలగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. అనంతరం మహిళా పోలీసులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ ఎస్ఐ. తోట నాగరాజు, బూర్గంపాడు ఎస్ఐ ప్రసాద్, పాల్వంచ రూరల్ ఎస్ఐ. సురేష్, టౌన్ ఎస్ఐ. కళ్యాణి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

– ప్రభుత్వ ఆసుపత్రిలో : పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో డిసిహెచ్ రవిబాబు, ఆసుపత్రి సూపరిండెంట్ రామ్‌ప్రసాద్‌ల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా వైద్యాధికారి తుకారాం రాథోడ్ మాట్లాడుతూ సమాజ సేవకు, కుటుంబ అభివృద్ధికి మహిళల చేసే సేవ వెల కట్టలేనిదని కొనియాడారు. అనంతరం మహిళా వైద్యులను, నర్సులను, సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సోమరాజు దొర, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌పివి టీకాతో ఆడపిల్లలకు ప్రాణాంతక వ్యాధులు దూరం

సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వసుంధర

ప్రజాపక్షం/తిరుమలాయపాలెం : 14 నుంచి 15 సంవత్సరాల వయస్సు గల ఆడపిల్లలకు హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకా ఎంతో మేలును చేస్తుందని సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ వసుంధర తెలిపారు. భవిష్యత్తులో వచ్చే గర్భాశయ గ్రీవ క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులను నివారించడంలో ఈ టీకా ముఖ్యపాత్ర పోషిస్తుందని ఆమె పేర్కొన్నారు.చిన్న వయస్సులోనే హెచ్‌పీవీ టీకా వేయించడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరిగి వైరస్‌లను ఎదుర్కొనే సామర్థం పెరుగుతుందని ముఖ్యంగా యౌవన దశలో ఉన్న బాలికలకు ఈ టీకా వేయించడం ద్వారా భవిష్యత్తులో వచ్చే సర్వికల్ క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు. హెచ్‌పీవీ వైరస్ కారణంగా మహిళల్లో గర్భాశయ గ్రీవ క్యాన్సర్ ఎక్కువగా నమోదవుతుందని, అందువల్ల తల్లిదండ్రులు తమ కుమార్తెలకు 14, 15 సంవత్సరాల వయసులో ఉన్న ఆడపిల్లలకు ఈ టీకా వేయించేందుకు ముందుకు రావాలని ఆమె సూచించారు. బాలికల ఆరోగ్య రక్షణ కోసం హెచ్‌పీవీ టీకా చాలా అవసరమని ఆమె తెలిపారు. తిరుమలాయపాలెం మండలంలో మొత్తం 14 నుంచి 15 సంవత్సరాల వయసు గల ఆడపిల్లలు 400 మంది ఉన్నారని వీరందరికీ ప్రభుత్వం అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో టీకాలు వేసేందుకు సిద్ధంగా ఉందని టీకా కోసం వచ్చే విద్యార్థినిలు తమ వెంట ఆధార్ కార్డు తో పాటు తల్లిదండ్రులను వెంటబెట్టుకొని రావాలని సూచించారు టీకా వేసిన తరవాత కొంత సేపు తల్లిదండ్రుల సమక్షంలో పిల్లలను పర్యవేక్షణలో ఉంచుతామని టీకా వేసిన కొద్ది నిమిషాల్లో కొందరు పిల్లలకు జ్వరం టీకా వేసిన ప్లేస్ లో కొంచెం నొప్పి ఉంటుందని తెలిపారు. జిల్లా వైద్య అధికారులు ప్రారంభించిన వెంటనే టీకాలను ప్రారంభిస్తారని ఆమె తెలిపారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ ఆమె ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. మహిళలంతా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పాటించి తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె కోరారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన పొంగులేటి మాధురి

ప్రజాపక్షం/కొణిజర్ల : మండల పరిదిలోని తనికెళ్ల గ్రామానికి చెందిన బండి శ్రీనివాసరావు, రోజా దంపతుల పుత్రుడు ముఖేష్, శ్రీలేఖ వివాహము ఖమ్మం మొగిలి పాపిరెడ్డి ఫంక్షన్ హాలలో ఆదివారం వివాహం జరిగింది. ఈ వివాహానికి రెవిన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి పొంగులేటి మాధురి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వధూవరులకు నూతన వస్త్రాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట గడల భాస్కర్‌రావు, కాంగ్రెస్ నాయకులు గడల నరేంద్రనాయుడు, బండి వెంకటేశ్వర్లు, బండి లక్ష్మీ నారాయణ, కొత్తా శ్రీనివాసరావు, సంధ్యారాణి పాల్గొన్నారు.

ఆసుపత్రిలో అన్నదానం

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో వాసిరెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఆదివారం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల సహాయకులకు సత్యసాయి సేవా సమితి సారధ్యంలో వాసిరెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో వాసిరెడ్డి కుసుమ జ్ఞాపకార్థం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరభద్రం, సుబ్బారావు, రామసీత, అర్జున్‌రావు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తాటిపూడిలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

ప్రజాపక్షం/వైరా: ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆదివారం తాటిపూడి గ్రామంలో సర్పంచ్ అశ్విని నాగరాజు ఆధ్వర్యంలో వివిధ రకాల పారిశుద్ధ్య పనులతో పాటు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా గ్రామసభను నిర్వహించి వైరా మండల సర్పంచ్ సంఘానికి ఉపాధ్యక్షురాలిగా ఎన్నికైనందుకు తాటిపూడి సర్పంచ్ జవ్వాజి అశ్విని నాగరాజుకి, గత 40 సంవత్సరాలుగా ఎందరికో పురుడు పోసిన మంత్రసానిగా, రిటైర్డ్ ఆయమ్మ సావిత్రిమ్మకు,మ ండల అధికారి రాజ్యలక్ష్మి కి, సెక్రటరీ శ్రీలతకు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ షేక్ ఇస్మాయిల్, వార్డు మెంబర్స్ నాగలక్ష్మి, సంధ్యారాణి, పంచాయతీ మహిళా సిబ్బంది తదితర గ్రామ మహిళలు పాల్గొన్నారు.

15వ వార్డులో పారిశుధ్య పనులు

ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీ 15వ వార్డు దిద్దుపూడిలో ఆదివారం డ్రైనేజీల్లో పేరుకుపోయిన మట్టిని మున్సిపల్ సిబ్బందితో కౌన్సిలర్ నల్లమోతు శైలజ సురేష్ క్లీన్ చేపిస్తున్నారు. అదే విధంగా నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దుర్వాసనలు రాకుండా బ్లీచింగ్ చల్లించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నల్లమోతు శైలజ సురేష్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో వార్డులో పారిశుద్ధ్యం పట్ల పూర్తిస్థాయిలో పనులు చేసేందుకు మున్సిపల్ సిబ్బంది కూడా అందుబాటులోకి వస్తున్నారు. ప్రజలు కూడా పారిశుద్ధ్యం పట్ల నిర్లక్ష్యం చేయొద్దు, శుభ్రతగా ఉండేవిధంగా పరిసరాలను ఉంచుకోవాలి, ఇది మనందరం బాధ్యత అని కౌన్సిలర్ నల్లమోతు శైలజ సురేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది నల్లమోతు సైదేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆలయ కమిటీ అభివృద్ధికి సహకరిస్తా

ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీ రెండో వార్డు కౌన్సిలర్ తిరుపతి శివకుమారి శ్రీను దంపతులను మహాలోఇ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆదివారం వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాబోయే ఆలయ వార్షికోత్సవ ప్రణాళికకు సంబంధించిన పత్రాన్ని కౌన్సిలర్ తిరుపతి శివకుమారికి అందజేశారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన కందాళ

ప్రజాపక్షం/కూసుమంచి: కూసుమంచి మండలంలోని బీవీ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో దాసరి వెంకన్న, రజని దంపతుల కుమారూ లావణ్య, వంశీకృష్ణ యాదవ్‌ల వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకకు పాలేరు మాజీ శాసన సభ్యులు కందాళ ఉపేందర్‌రెడ్డి హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. దాంపత్య జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కూసుమంచి మండల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, బంధుమి